ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- ప్రజావాణిలో అర్జీల స్వీకరణ

మహిళ నుంచి అర్జీ స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 10: ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రజావాణికి 30 అర్జీలు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంత రావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నా భూమి ఇప్పించండి సారు

జగిత్యాల శివారులో సర్వే నంబర్ 1751లో తనకు 0.29 గుంటల భూమి ఉంది. కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కబ్జాదారుల నుంచి నా భూమిని కాపాడాలని కలెక్టర్‌కు విన్నవించింది. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

-కడార్ల రాజమ్మ, మంచినీళ్ల బావి (జగిత్యాల)

పింఛన్ డబ్బులు ఇప్పించండి

నాకు వచ్చే దివ్యాంగ పింఛన్ డబ్బులను మూడేళ్లుగా నా భార్య తీసుకుంటున్నది. మా ఇద్దరి పేరు మీద జాయింట్ అకౌంట్ ఉంది. బ్యాంకులో డబ్బులు పడితే ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. దీంతో తాను మందులు కొనుక్కోవడానికి ఇబ్బందిగా ఉంది. అలాగే, తనకు తిండి కూడా పెట్టడం లేదు. పింఛన్ డబ్బులు తనకే ఇప్పించాలని వేడుకున్నాడు.

-ఇగుర్ల సిర్రం రాజు, కొనాపూర్ (సారంగాపూర్ మండలం)

ఓటరు జాబితాల్లో అనర్హులను తొలగించండి

ఓటరు జాబితాల్లో అర్హులను కాకుండా అనర్హులను చేర్చారని, ఓటు వేయడానికి అర్హత లేని అనేక మంది వ్యక్తులు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకున్నారని, వీటిని తొలగించాలి. కొంతమంది గ్రామంలో నివాసం ఉండకున్నా, గ్రామ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్నారు. ఓటరు జాబితాలను సరిదిద్ది అర్హులైన ఓటర్లను మాత్రమే చేర్చేలా చర్యలు తీసుకోవాలి.

-బోర్నపెల్లి యూత్ సభ్యులు (రాయికల్ మండలం)

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఫిబ్రవరి 10: మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన తోపారపు గంగాధర్‌కు రూ. 55 వేలు, భార్గవికి రూ. 38,500, గడీల సోనికి రూ. 27,500, ఏలేటి లక్ష్మికి రూ. 42.500, అయిలవేణి మంజులకు రూ. 20 వేలు, రానవేన సాయమ్మకు రూ. 60 వేలు, సంఘ సత్తయ్యకు రూ. 60 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేపూరి నాగరాజు, మార్గం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేశ్, సురేందర్‌రెడ్డి, మేదరి లాజర్, ఉరుమడ్ల నర్సయ్య, దాసరి శంకర్, మధుకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించవద్దు

మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఫిబ్రవరి 10: జిల్లాకు మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిజామాబాద్‌కు తరలించేందుకు ఎంపీ అర్వింద్ ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రశ్నించారు.? పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు కాగా, ధర్మపురి మండలం నేరెళ్ల ప్రాంతంలో 30 ఎకరాల భూమిని సైతం చూపించడం జరిగిందన్నారు. విద్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యేవరకు పట్టణంలోని ఎస్టీ హాస్టల్ భవనాన్ని వినియోగించుకునేందుకు నిర్ణయం తీసుకున్నారని, నవోదయ విద్యాలయ అధికారులు కూడా స్థల పరిశీలన చేశారని తెలిపారు. నవోదయ విద్యాలయాన్ని ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు తరలించాలని కేంద్రానికి లేఖ రాశారని, ఈ విషయమై ఢిల్లీలో విద్యాలయ అధికారులను కలిసి లేఖ అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దినేశ్, రాజేశ్, రవీందర్, సింహరాజు ప్రసాద్, రాజేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST

★ I Yelle Sai Sumanth S/o. Janardhan, H.No. 2-77/4, Sairam nagar Road, No. 6, Seetharampur, Kothapally Mandal, Karimnagar Dist. My Pass Port No. U7385331 Lost at Xerox Shop in Seetharampur Chowrastha any one Find Please Call Me : 8328249424
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థుల ఘర్షణ

- ఆరుగురి సస్పెండ్

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 10: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల మధ్య జరిగిన ఈ ఘర్షణలో ఓ విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఘర్షణకు పాల్పడిన ఆరుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ మాధవీలత సోమవారం సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హాస్టల్‌లో జరిగే విషయాలు, తోటి విద్యార్థులు చేస్తున్న చర్యలను సిబ్బందికి తెలియజేస్తున్నాడని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిపై పలువురు కక్ష పెంచుకున్నారు. ఈ విషయమై ఆదివారం రాత్రి పది గంటల తర్వాత నిద్రించే సమయంలో సదరు విద్యార్థిని తోటి విద్యార్థులు ప్రశ్నించారు. మాటామాటా పెరగడంతో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, సదరు విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. సోమవారం ఉదయం విషయం బయటకు పొక్కడంతో ప్రిన్సిపాల్ సంబంధిత విద్యార్థులను పిలిపించి ఆరాతీశారు. అలాగే, వారి తల్లిదండ్రులను పిలిపించి, విషయాన్ని గురుకులాల కార్యదర్శికి తెలియజేశారు. గురుకులాల కార్యదర్శి ఆదేశాలతో ఘర్షణకు పాల్పడిన ఆరుగురు విద్యార్థులను ఈ విద్యాసంవత్సరం చివరి వరకు సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపాల్ నిర్ణయం తీసుకున్నారు. వెంటనే విద్యార్థులను గురుకులం నుంచి తల్లిదండ్రులతో పంపించారు.

బాధితుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 26: బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. బాధితులతో ఎస్పీ అశోక్‌కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులు సమర్పించిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని మోహన్‌రావుపేట, జోగన్‌పల్లి, పైడిమడుగు గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, పచ్చదనం పరిశుభ్రత, మాదక ద్రవ్యాల నివారణ, చెడు వ్యసనాలకు బానిస కావద్దని పాటల ద్వారా గ్రామస్తులకు వివరించారు.

గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్టు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 10: మండలంలోని గోదూర్, డబ్బా, యామాపూర్ గ్రామాల్లో గీత కార్మికులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా సోమవారం టాపింగ్ టెస్టు నిర్వహించారు. గోదూర్ గ్రామంలో మెట్‌పల్లి ఎక్సైజ్ ఎస్ఐ సందీప్‌రావు టాపింగ్ టెస్టు చేపట్టగా, 9 మంది ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు నేరేళ్ల సుభాశ్, గోదూరు గీత కార్మిక సంఘం సభ్యులు జగదీశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, కట్టపెద్ద నర్సయ్య, కట్ట రవి, శ్రీనివాస్‌గౌడ్, అఖిల్, చరణ్‌గౌడ్, విజయ్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మల్లాపూర్, ఫిబ్రవరి 10: మండలంలోని మొగిలిపేట గ్రామంలో కోటి లింగేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన కడకుంట్ల అంజయ్య రూ. 51,116 సోమవారం వీడీసీ సభ్యులకు అందజేశారు. ఇక్కడ వీడీసీ అధ్యక్షుడు మహబూబ్‌ఖాన్, వీడీసీ సభ్యులు గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సయ్య, మహేందర్, భూమన్న, గంగారం, తదితరులున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తదితరులు

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

జగిత్యాల/జగిత్యాల టవర్ సర్కిల్, ఫిబ్రవరి 10: జగిత్యాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లోక బాపు రెడ్డి, ఓరుగంటి రమణా రావు, ఆసీఫ్, దేవేందర్ నాయక్, శీలం ప్రవీణ్, బీఆర్ఎస్వీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మామిడి సస్యరక్షణ చర్యలపై అవగాహన

మామిడితోటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రాయికల్, ఫిబ్రవరి 10: రాయికల్ మండలం భూపతిపూర్‌లోని రైతువేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటల్లో చేపట్టే సస్యరక్షణ చర్యలపై సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, పిందె దశలో సక్రమంగా నీటి తడులు అందించాలన్నారు. మామిడిలో కోత అనంతరం జనుము, జీలుగ సాగు చేసి దున్నితే భూసారం పెరుగుతుందని, పూత దశలో తేనెటీగల పెంపకం చేపడితే అధిక పిందెలు కడతాయని తెలిపారు. అనంతరం భూపతిపూర్‌లోని మామిడి తోటలు, ఆలూరులోని పుచ్చకాయ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు బలరాం, స్వాతి, స్వాతి, ఉద్యానవన శాఖ అధికారి స్వాతి, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి రాజేశ్ పాల్గొన్నారు.

వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

జగిత్యాల, ఫిబ్రవరి 10: జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా తమకు భౌతికంగా దూరమైన పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కాళ్లు కడిగి పాదాభివందనం చేసి ఉపాధ్యాయులపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. గురువులు మాట్లాడుతూ, 25 ఏండ్ల తర్వాత విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తాము తీర్చిదిద్దిన విద్యార్థులు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా, జర్నలిస్టులుగా, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలను కాపాడాలంటే అది తల్లిదండ్రులతోనే సాధ్యమని, పిల్లల్లో పెద్దలు, గురువుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు జాతీయ అవార్డు గ్రహీత కైలాసం, రాజేశ్వర్, శ్రీనివాసరావు, కృష్ణగోపాల్, అజయ్‌కుమార్, ప్రకాశ్ రావు, గంగాధర్, కిషన్, జగపతి పాల్గొన్నారు.

అంజన్నకు బంగారు తాపడం, వెండి తొడుగు బహూకరణ


అంజన్నకు బంగారు తాపడం, వెండి తొడుగు తీసుకువస్తున్న మహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 10: కొండగట్టు ఆంజనేయ స్వామికి సోమవారం హైదరాబాద్‌లోని ఏఎంఆర్ ఇండియా చైర్మన్ మహేశ్వర్ రెడ్డి 325 గ్రాముల బంగారు తాపడం, గర్భాలయ ద్వారానికి కుడి, ఎడమ వైపు ద్వార బంధనం కోసం 48 కిలోల ఐదు గ్రాముల వెండి అందజేసినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. విలువ సుమారు రూ. కోటి ఉంటుందన్నారు. అలయ అర్చకులు బంగారు, వెండి వస్తువులను సంప్రోక్షణ నిర్వహించి స్వామి వారికి అలంకరించినట్లు చెప్పారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లిటౌన్, ఫిబ్రవరి 10: పట్టణ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం సిబ్బంది చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. గృహిణులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి మున్సిపల్ వాహనంలో వేయాలని సూచించారు. ఆరుబయట, మురుగు కాలువల్లో చెత్తను వేయవద్దన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, టెక్నికల్ ఇన్‌చార్జి విష్ణు, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

మల్లాపూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వైపరీత్యాలతో సంభవించే ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూకంపం, రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎస్ఐ రాజు, ఆర్ఐ సురేశ్‌కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

మాజీ మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

ధర్మపురి, ఫిబ్రవరి 10: బుగ్గారం మండల కేంద్రంలో ఈనెల 13న నిర్వహించే ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ రథోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ మాజీ మంత్రి ఈశ్వర్‌ను సోమవారం కరీంనగర్‌లోని నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, నాయకులు మూల శ్రీనివాస్, పూర్ణచందర్ ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కొడిమ్యాల, ఫిబ్రవరి 10: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 47 మంది విద్యార్థులు కరాటేలో ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించినట్లు కరాటే కోచ్ బరిగె లక్ష్మీరాజం తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో గల ఎల్వీఆర్ విండోస్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించగా, హీరో భానుచందర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

నియామకం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 10: మెట్‌పల్లి పట్టణ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమిడి మహేందర్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే అలీమొద్దీన్, కోశాధికారిగా యాదగిరి, న్యాయ సలహాదారులుగా వెంకటేశ్వర్లు, ఐలయ్య, శ్రీనివాస్, కార్యవర్గసభ్యులుగా పవన్, జాహిద్, షకీల్, శ్రీనివాస్, ప్రవీణ్, ముఖీం, అస్లాం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

ఆటో డ్రైవర్ల శ్రమదానం

వెల్గటూర్, ఫిబ్రవరి 10: వెల్గటూర్ నుంచి కుమ్మరిపల్లి వెళ్లే రోడ్డుపై పడిన గుంతలను సోమవారం ఆటో డ్రైవర్లు తమ సొంత ఖర్చులతో పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు కొత్త హరీశ్, ఉపాధ్యక్షుడు బిడారి తిరుపతి, ఆటో డ్రైవర్లు తరల్ల తిరుపతి, కేశవ్, సాయి, రాయమల్లు, గట్టయ్య, మల్లేశ్, రాజేందర్, రామ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 10: పట్టణంలోని బేకరీ, స్వీట్‌హౌస్, వైన్స్, కిరాణా దుకాణాల్లో సోమవారం మున్సిపల్ ప్రత్యేకాధికారి గౌతమ్‌రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాల్లో వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. వివిధ దుకాణాలకు కలిపి రూ. 6 వేలు జరిమానా విధించి, రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ప్రవీణ్, విష్ణు, నిజామొద్దీన్, ప్రశాంత్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడికి అభినందన

జగిత్యాల, ఫిబ్రవరి 10: క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన మాస్టర్ స్ట్రోక్స్ 4 డెల్వ్ ఇన్ ద నాచుర్ సబ్జెక్ట్‌పై హైదరాబాద్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో గల నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనలో జగిత్యాలకు చెందిన బోగ అశోక్ వేసిన ఆక్రిలిక్స్ పెయింటింగ్ ఉత్తమ పురస్కారానికి ఎంపికైంది. ఫైన్‌ఆర్ట్స్ ఉప కులపతి ప్రొఫెసర్ గంగాధర్, ప్రముఖ చిత్రకారులు ఉదయ్‌కుమార్ మర్లపూడి, చిత్ర, శివప్రసాద్ డాకోజు, కవి రజా హుస్సేన్, క్రియేటివ్ హార్ట్స్ వ్యవస్థాపకుడు అంజి చేతుల మీదుగా మెమొంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌ను పలువురు అభినందించారు.

ఉచిత శిక్షణకు స్పందన

శిక్షణకు హాజరైన యువతీయువకులు

జగిత్యాల, ఫిబ్రవరి 10: జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఆర్మీ శిక్షణకు సోమవారం స్థానిక గీత విద్యాలయం గ్రౌండ్‌లో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 మంది యువతీయువకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా హాజరైన మై విలేజ్ షో క్రియేటర్ శ్రీకాంత్, ప్రముఖ నటుడు అంజిమామా మాట్లాడుతూ, శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు కలవేణి శ్రీనివాస్, మంగళంపెల్లి రాజు, ముద్రబోయిన రాజు, ట్రైనర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్

జగిత్యాల, ఫిబ్రవరి 10: జగిత్యాలలో సెంట్రల్ ముస్లిం కమిటీ సమావేశం సోమవారం కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 10: జిల్లాలోని కుమ్మరి కులస్తులు వృత్తి నైపుణ్య శిక్షణ కోసం ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, సెల్ నంబర్‌తో ఈనెల 15వ తేదీలోపు జిల్లా కేంద్రంలోని కుమ్మరి సంఘం జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీర్‌పూర్ ఘాట్‌రోడ్డుకు మరమ్మతులు

ఘాట్ రోడ్డుపై మొరం పోసిన అధికారులు

సారంగాపూర్, ఫిబ్రవరి 10: బీర్‌పూర్ ఘాట్ రోడ్డు వర్షాలకు కోతకు గురై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ఈనెల 8న 'ప్రమాదకరంగా ఘాట్ రోడ్డు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఘాట్ రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

13న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

సారంగాపూర్, ఫిబ్రవరి 10: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాల్లో అభ్యంతరాలపై ఈనెల 13న మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా పార్టీల నాయకులు ఉదయం 11.30 గంటలకు హాజరుకావాలని కోరారు.

'విజయవంతం చేయాలి'

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మపురి, ఫిబ్రవరి 10: ఏకీకృత పెన్షన్ స్కీం (యూపీఎస్)కు వ్యతిరేకంగా మార్చి 2న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించతలపెట్టిన యుద్ధ భేరి కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కోరారు. ధర్మపురి పట్టణంలోని జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆయన యుద్ధభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాన పవన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూపీఎస్ పేరుతో ఉద్యోగుల భవిష్యత్‌ను కార్పొరేటర్లకు తాకట్టు పెడుతున్నదన్నారు. దీంతో ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు.

బైండోవర్